విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 59 సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




## కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్

హైదరాబాద్,-ప్రజా స్వేచ్ఛ

నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు.

-మిగతా 3 లో

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

## ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి

- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట, -ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట

-మిగతా 3 లో

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

- దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్‌ఎంసీ కమిషనర్




హైదరాబాద్

మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్‌ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్‌ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్‌ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని

-మిగతా 3 లో

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు
- డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం



తిరుమల

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు

-మిగతా 3 లో



# ట్రంప్ మరో టారిఫ్ బాంబ్..

- కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం
- కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు

వాషింగ్టన్, -ప్రజా స్వేచ్ఛ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ

-మిగతా 3 లో



## పాకిస్థాన్‌లో భారీ పేలుడు..

- ఎనిమిది మంది మృతి..
- 20 మంది వరకు గాయం
- షాకింగ్ వీడియో

న్యూఢిల్లీ

పాకిస్థాన్ లో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టా లో జరిగిన ఈ పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు.క్వెట్టాలోని జర్ఘున్ రోడ్ లోని గల పాక్ ఫ్రంటియర్ కోర్ ప్రధాన కార్యాలయం సమీపంలో మంగళవారం ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి సమీపంలోని భవనాలు, ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మంది వరకూ గాయపడ్డారు. పేలుడు తర్వాత ఆ ప్రాంతంలో కాల్పులు శబ్దం కూడా వినిపించినట్లు స్థానికులు తెలిపారు.

-మిగతా 3 లో



## సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

- శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి
- ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి

హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ

ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.

-మిగతా 3 లో

# రూ. 50 వేలు దాటితే నగదు సీజ్!

- అత్యవసరమైతే ఆధారులు చూపాలి
- తక్కువ మొత్తం అయితే రెవిన్యూ ఆఫీసర్ల వద్ద జమా
- ఎక్కువ డబ్బు అయితే ఐటీ,జీఎస్టి శాఖ ద్వారా కోర్టుకు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

## మొదలైన ఎన్నికల తనిఖీలు



హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రంలో పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ అమలులోకి రావడంతో పాటు ఎన్నికల కోడ్ కూడా అమలైంది. ఈ నేపథ్యంలో, ఎన్నికల అధికారులు నగదు రవాణాపై కఠిన నిబంధనలు విధించారు. దీనిలో భాగంగా, రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లేందుకు సరైన ఆధార పత్రాలు తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు.

**నగదు రవాణా నిబంధనలు**

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున, ప్రయాణంలో రూ. 50 వేల వరకు మాత్రమే వెంట ఉంచుకోవడానికి అనుమతి ఉంటుంది. అంతకన్నా ఎక్కువ మొత్తం ఉండి, దానికి సంబంధించిన సరైన పత్రాలు లేకపోతే పోలీసులు ఆ నగదును సీజ్ చేస్తారు.

**తక్కువ మొత్తం (రూ. 50 వేలపైన):** తనిఖీల్లో పట్టుబడిన తక్కువ మొత్తంలో ఉన్న నగదును రెవిన్యూ అధికారుల వద్ద

-మిగతా 3 లో



## పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గం..

- గాజాపై ట్రంప్ ఫార్ములాను స్వాగతించిన భారత్

న్యూఢిల్లీ

ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు కీలక ముందడుగు పడిన విషయం తెలిసిందే. గాజాలో యుద్ధం ముగింపుకు ట్రంప్ సూచించిన 20 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ట్రంప్ ప్లాన్‌ను పలు దేశాలు స్వాగతిస్తున్నాయి. తాజాగా గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ కూడా స్వాగతించింది.గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెలకొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఆ పోస్టు వైరల్ అవుతోంది.ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గాజాలో యుద్ధం

-మిగతా 3 లో

## బీహార్‌లో 7.42 కోట్ల ఓటర్లు..

- సిర్ ప్రక్రియ విజయవంతమైందన్న ఈసీ



పాట్నా

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. ఆ రాష్ట్ర ఓటర్లకు చెందిన తుది జాబితాను మంగళవారం రిలీజ్ చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నేపథ్యంలో వెల్లువెత్తిన అభ్యర్థనలకు స్పందించిన ఎన్నికల సంఘం, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత మంగళవారం రాష్ట్ర ఓటర్లకు చెందిన తుది జాబితాను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలకు చెందిన తేదీలను వెల్లడించే సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో.. బీహార్‌కు చెందిన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఓటర్ల జాబితా గురించి ఫేస్‌బుక్ అకౌంట్‌లో ప్రకటన చేశారు. voters.eci.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ప్రజలు తమ పేర్లను పరిశీలించుకోవచ్చు అని సోషల్ మీడియా పోస్టులో ఎన్నికల సంఘం అధికారి పేర్కొన్నారు.బీహార్ ఓటర్ల జాబితా

-మిగతా 3 లో

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

- మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం
- బీఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పీసీసీ చీఫ్



హైదరాబాద్,-ప్రజా స్వేచ్ఛ

బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో

-మిగతా 3 లో

# బాలికను పెళ్లాడినా పోక్సో కేసు నుంచి తప్పించుకోలేరు!..

## బాంబే హైకోర్టు తీర్పు



**ముంబె-ప్రజా స్వేచ్ఛ**

మైనర్‌ను వివాహం చేసుకున్నా, వారికి బిడ్డ పుట్టినా పోక్సో చట్టం కింద నమోదైన అత్యాచారం కేసుల నుంచి నిందితుడికి విముక్తి లభించదని బాంబే హైకోర్టు తీర్పు ఇచ్చింది. పెళ్లి చేసుకున్నంత మాత్రాన ఆ చట్టం కింద శిక్షను తప్పి ంచుకోలేరని స్పష్టం చేసింది.మహారాష్ట్రలోని అకోలాకు చెందిన 29 ఏళ్ల యువకుడు తనపై నమోదైన రేప్ కేసును రద్దు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ తిరస్కరించింది. 17 ఏళ్ల బాలికతో తనది సమ్మతితో కూడిన సంబంధం అని, ఆమెకు 18 ఏళ్లు నిండాకనే వివాహం చేసుకున్నామని నిందితుడు వాదించాడు.

# కక్ష ఉంటే నాపైన కేసులు పెట్టండి..

## -స్టాలిన్‌కి విజయ్ సవాల్



**న్యూఢిలీ-ప్రజా స్వేచ్ఛ**

కరూర్ సభలో తాను కాని, తన పార్టీ నిర్వాహకులు కాని ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించ లేదని టీవీకే అధినేత విజయ్ తెలిపారు. తాము ఎటువంటి తప్పు చేయలేదని, కాని తన పార్టీ నాయకులు, సోషల్ మీడియా యూజర్లపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటే తనపైన తీర్చుకోవాలని, వారిని తాకవద్దని నేరుగా ముఖ్యమంత్రి స్టాలిన్ పేరు చెబుతూ విజయ్ సవాలు చేశారు. మరోవైపు క్రూరమైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమిళనాడులో కూడా జెన్‌జీ విప్లవం వస్తుందంటూ టీవీకే ప్రధాన కార్యదర్శి ఆధవ్ అర్జున మంగళవారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

# బీజేపీ సీనియర్ నేత మల్హోత్రా కన్నుమూత

## 1999 ఎన్నికల్లో మన్మోహన్ సింగ్‌పై గెలుపు



**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

బీజేపీ సీనియర్ నాయకుడు విజయ్‌కుమార్ మల్హోత్రా(93) మంగళవారం ఢిల్లీలో కన్నుమూశారు. 1931 డిసెంబర్ 3న లాహోర్‌లో జన్మించిన ఆయన రాజకీయ జీవితం జన్‌సంఘ్‌తో మొదలైంది. ఆ తర్వాత ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు పనిచేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు.ఢిల్లీ ముఖ్య నేతల్లో ఒకరిగా ఎదిగిన ఆయన 1999 లోక్‌సభ ఎన్నికల్లో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌పై విజయం సాధించారు. 'ఎక్స్' వేదికగా మల్హోత్రా మృతికి ప్రధాని మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ నివాళి అర్పించారు. పార్టీకి, ప్రజలకు ఆయన చేసిన సేవల్ని గుర్తుచేసుకున్నారు.

# లండన్‌లో గాంధీజీ విగ్రహంపై జాత్యహంకార రాతలు

## తీవ్రంగా ఖండించిన భారత్

**లండన్ -ప్రజా స్వేచ్ఛ**

: బ్రిటన్ రాజధాని లండన్‌లోని చారిత్రక టావీస్టాక్ స్క్వేర్‌లో దారుణం జరిగింది. ఆ ప్రఖ్యాత కూడలిలో ఉన్న భారత జాతిపిత మహాత్మాగాంధీ కాంస్య విగ్రహంపై గుర్తు తెలియని వ్యక్తులు పిచ్చిరాతలు రాశారు. జాత్యహంకారంతోనే ఇలాంటి పిచ్చిరాతలు రాసివుంటారని భావిస్తున్నారు. మహాత్ముడి విగ్రహంపై అసభ్య వ్యాఖ్యలతో కూడిన రాతలున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ దుశ్చర్యను లండన్‌లోని భారత హైకమిషన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేసింది.

గాంధీజీ జయంతి (అక్టోబరు 2)ని అంతర్జాతీయ అహింసా దినంగా జరుపుకుంటారని, దీనికి సరిగ్గా మూడు రోజుల ముందు ఈ దారుణం జరగడం బాధాకరమని భారత హైకమిషన్ పేర్కొంది. దీన్ని అహింసా వాదంపై జరిగిన హింసాత్మక దాడిగా



అభివర్ణించింది. ఈ ఘటన వార్త విని తాము విచారానికి గురయ్యామని తెలిపింది. దీని సమాచారాన్ని వెంటనే స్థానిక అధికార యంత్రాంగానికి చేరవేశామని వెల్లడించింది. గాంధీజీ విగ్రహాన్ని త్వరితగతిన పునరుద్ధరించే అంశంపై సంబంధిత అధికార విభాగంతో సమన్వయం చేసుకుంటున్నామని చెప్పింది.

**దర్యాప్తు చేస్తున్నాం : అధికారులు**

ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, పూర్తి వివరాలను సేకరించడంపై ఫోకస్ పెట్టామని లండన్ మెట్రోపాలిటన్ పోలీస్, నగర పాలక సంస్థ (క్యామ్‌డెన్ కౌన్సిల్) అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ఆరంభంలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్‌లో పర్యటించారు. ఆ సందర్భంగా ఆయన బస చేసిన హొటల్ వద్ద పలువురు ఖలిస్థానీలు నిరసనకు దిగారు. దాన్ని 'భద్రతా ఉల్లంఘన' గా భారత్ అభివర్ణించింది. ఎస్ జైశంకర్ బస చేసిన హొటల్ వద్దకు నిరసనకారులను అనుమతించడాన్ని తప్పుపట్టింది.

**గాంధీ లా చేసిన కాలేజీ సమీపంలో ఏర్పాటు**

మహాత్మా గాంధీ ఉన్నత విద్య కోసం 1888 సంవత్సరంలో భారత్ నుంచి లండన్‌కు వెళ్లారు. ఆయన 1888 సంవత్సరం నవంబరు 6న యూనివర్సిటీ కాలేజ్ లండన్(యూసీఎల్)లో లా కోర్సులో చేరారు. భారత చట్టాలపై అక్కడ అధ్యయనం చేశారు. ఈ కాలేజీలో చదువుకున్న ఇతర ప్రముఖుల్లో నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ కూడా ఉన్నారు.

# గాజా యుద్ధానికి తెరపడేనా?..

**కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకారం**
**నెతన్యాహుతో ట్రంప్ చర్చలు ఫలప్రదం**
**20 సూత్రాల శాంతి ప్రణాళిక విడుదల**
**ఒప్పుకోకుంటే హమాస్‌ను అంతం చేస్తాం**
**-డొనాల్డ్ ట్రంప్**

**వాషింగ్టన్ డీసీ -ప్రజా స్వేచ్ఛ**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం రాత్రి వాషింగ్టన్ డీసీలో చర్చలు జరిపిన అనంతరం గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అంగీకరించారు. చర్చల అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలస్తీనాలో దీర్ఘకాలంగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో రూపొందించిన 20 సూత్రాల ప్రణాళికను వారు విడుదల చేశారు. కాల్పుల విరమణ విధివిధానాలను స్థూలంగా వివరించిన ట్రంప్ గాజాలో యుద్ధాన్ని నిలిపివేసేందుకు, బందీల విడుదలకు, తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు దీన్ని రూపొందించినట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనలకు హమాస్ అంగీకరించని పక్షంలో ఆ గ్రూపును పూర్తిగా నిర్మూలించేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా సంపూర్ణ సహకారం ఉంటుందని ట్రంప్



ప్రకటించారు. గాజాలో శాంతి స్థాపనే ఈ ప్రణాళిక లక్ష్యమని నెతన్యాహు తెలిపారు. హమాస్ తన ఆయుధాలను పూర్తిగా వదిలిపెట్టాలని, గాజాలో శాంతియుత ప్రభుత్వం ఏర్పడాలని ఆయన చెప్పారు. గాజా నుంచి తన బలగాలను ఇజ్రాయెల్ క్రమంగా ఉపసంహరించుకుంటుందని హామీ ఇస్తూ అయితే సులంభంగానైనా క్లిష్టంగానైనా ప్రక్రియను కొనసాగిస్తామని వ్యాఖ్యానించారు. సెప్టెంబర్ 9న ఖతార్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడికి నెతన్యాహు క్షమాపణ చెప్పారు. హమాస్ చీఫ్ ఖలీల్ అల్-హయ్యాని ఖతార్‌లో హతమార్చేందుకు ఇజ్రాయెలీ సైన్యం ప్రయత్నించింది. ఈ దాడి నుంచి అల్-హయ్యా తప్పించుకోగా ఖతారీ అధికారితోసహా ఆరుగురు మరణించారు.

**హమాస్ తిరస్కరణ**

అయితే ఈ ప్రతిపాదనను హమాస్ తిరస్కరించింది. తమకు ఇంకా ముసాయిదా అందలేదని తెలిపిన హమాస్ ఆయుధాలు విడిచిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేసింది.

**3-4 రోజుల్లో తేల్చేయండి.. లేకపోతే విషాదాంతమే.. హమాస్‌కు ట్రంప్ వార్నింగ్**

తన 20 సూత్రాల శాంతి ప్రతిపాదనపై స్పందించేందుకు హమాస్‌కు మూడు, నాలుగు రోజుల వ్యవధి మాత్రమే ఉందని ట్రంప్ తెలిపారు. ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలో కాల్పుల విరమణ, బందీలను 72 గంటల్లో హమాస్ విడుదల చేయడం, హమాస్ నిరాయుధీకరణ, గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలు దశలవారీగా ఉపసంహరణ, ట్రంప్ సారథ్యంలో గాజాలో ఆపద్ధర్మ ప్రభుత్వం వంటివి ఉన్నాయి. తన శాంతి ప్రతిపాదనలు అంగీకరించేందుకు హమాస్‌కు 3, 4 రోజులు గడువు మాత్రమే ఇస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. మిగిలిన అన్ని పక్షాలు ఒప్పందంపై సంతకాలు చేశాయని, హమాస్ సంతకం చేయకపోతే దాని కథ విషాదాంతం అవుతుందని హెచ్చరించారు.

# వాంగ్‌చుక్‌పై దేశ వ్యతిరేకిగా ముద్ర వేస్తారా?

## -పాక్‌తో సంబంధాలు అంతా కల్పితం

## -వాంగ్‌చుక్ భార్య గీతాంజలి




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

లద్దాఖ్ రాష్ట్ర హోదా కోసం శాంతియుతంగా పోరాడుతున్న తన భర్త సోనం వాంగ్‌చుక్‌పై వస్తున్న ఆరోపణల్ని ఆయన భార్య గీతాంజలి ఆంగ్మో తీవ్రంగా ఖండించారు. వాంగ్‌చుక్‌పై దేశ వ్యతిరేక ముద్ర వేయటం.. తమపై ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కక్ష సాధింపు చర్యగా ఆమె పేర్కొన్నారు.మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ, పాకిస్థాన్ నిఘా సంస్థతో వాంగ్‌చుక్‌కు సంబంధాలున్నాయంటూ లద్దాఖ్ డీజీపీ చేసిన వాదనను ఆమె తోసిపుచ్చారు. ఇవి నిరాధార ఆరోపణలు అని పేర్కొన్నారు. లద్దాఖ్ పోలీసులు రాజకీయ ఎజెండాతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమంటూ ప్రభుత్వ యంత్రాంగానికి సవాల్ విసిరారు.

# మయన్మార్‌లో భూకంపం..

## అస్సాం, మణిపూర్, నాగాలాండ్‌లో ప్రకంపణలు



**న్యూఢిల్లీ, -**
**-ప్రజా స్వేచ్ఛ**

మయన్మార్‌లో భారత సరిహద్దుల వెంబడి స్వల్ప భూకంపం వచ్చింది. మంగళవారం ఉదయం 6.10 గంటలకు భూమి కంపించింది. దీని తీవ్రత 4.7గా నమోదయింది. మణిపూర్‌లోని ఉఖ్రుల్‌కు 27 కిలోమీటర్ల దూరంలోనే భూకంప కేంద్రం ఉండటంతో ఆ రాష్ట్రంతోపాటు నాగాలాండ్, అస్సాంలో కూడా ప్రకంపణలు చోటుచేసుకున్నాయి. భూ అంతర్భాగంలో 15 కిలోమీట్ల లోతులో కదలికలు సంభవించాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ తెలిపింది. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబంధించి వివరాలు తెలియాల్సి ఉన్నది.కాగా, సోమవారం అర్ధరాత్రి 12.09 గంటల సమయంలో మహారాష్ట్రలోని సతారా జిల్లాలో కూడా భూమి కంపించింది. దీని తీవ్రత 3.4గా ఉందని ఎన్‌సీఎస్ వెల్లడించింది. ఇక టిబెట్‌లో కూడా మంగళవారం ఉదయం భూకంపం వచ్చింది. ఉదయం 4.28 గంటలకు 3.3 తీవ్రత ప్రకంపణలు వచ్చాయి. అస్సాంలోని దిబ్రూగఢ్‌కు 303 కిలోమీటర్లు, అరుణచల్ ప్రదేశ్‌లోని పంగిన్‌కు 227 కిలోమీటర్ల దూరంలో భూకంపం కేంద్రం ఉన్నదని పేర్కొంది.

# టీసీఎస్‌లో 80వేల మందిపై వేటు?..

## -వార్తలను ఖండించిన టీసీఎస్

## -బెంబేలెత్తిపోతున్న ఉద్యోగులు

**ముంబై ప్రజా స్వేచ్ఛ**

దేశంలోని ప్రముఖ టెక్ కంపెనీల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఉద్యోగులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. తమ మొత్తం వర్క్ ఫోర్స్ నుంచి 12 వేల మందిని తొలగించబోతున్నట్టు ఈ ఏడాది ఆగస్టులో టీసీఎస్ ప్రకటించింది. అయితే, ఈ సంఖ్య చెప్పిన దానకంటే ఎక్కువగానే ఉంటుందని తెలుస్తున్నది. టీసీఎస్‌లో 15 ఏండ్లగా పనిచేస్తున్న ఓ





ఉద్యోగి స్నేహితుడు ఒకరు చేసిన ట్వీట్ ఇప్పుడు సంచలనమైంది.80 వేలమందిని రిజైన్ చేయాలని సంస్థ కోరినట్టు సోహమ్ అనే ఆ ఎక్స్ యూజర్ రాసుకొచ్చాడు. ఇది కాస్తా వైరల్ కావడంతో ఉద్యోగుల గుండెల్లో గుబులు మొదలైంది. ఇది చూసిన చాలామంది ఉద్యోగులు ఆ సంఖ్య నిజమే అయి ఉంటుందని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. టీసీఎస్‌లో పనిచేస్తున్న తన స్నేహితుడి భార్య కూడా ఇదే సంఖ్య చెప్పిందని జాషన్ అనే మరో యూజర్ చెప్పుకొచ్చాడు.

**ఆ వార్తలు అవాస్తవం:** టీసీఎస్ తమ సంస్థ 80 వేల ఉద్యోగాలను తొలగించిందంటూ సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను టీసీఎస్ అధికార ప్రతినిధి ఖండించారు. ఈ సమాచారం అవాస్తవమని స్పష్టం చేశారు.

# చెన్నైలోని థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లో ప్రమాదం

## పైకప్పు కూలి 9 మంది కార్మికులు మృతి.



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

చెన్నైలోని 'ఎన్నోర్' థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం సంభవించింది. అక్కడ 30 అడుగుల ఎత్తులో నిర్మాణం జరుపుకుంటున్న పైకప్పు హఠాత్తుగా కుప్పకూలి 9మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.మృతిచెందిన కార్మికులు అస్సాంకు చెందినవారిగా తెలిసింది. మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ ఘటనకు గల కారణం ఏంటన్నది తెలియరాలేదు.

# ట్రంప్ మరో టారిఫ్ బాంబ్..

(మొదటి తరువాయి)

సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

# పాకిస్థాన్‌లో భారీ పేలుడు..

(మొదటి తరువాయి)

ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో ప్రాణనష్టం అధికంగా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని ఆస్పత్రుల్లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. అయితే, ఈ పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పేలుడు దృశ్యాలు అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.

# పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గం..

ముగింపుకు ట్రంప్ 20 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించారు. ట్రంప్ ప్లాన్‌కు ఇజ్రాయెల్ అంగీకారం తెలిపింది. సోమవారం వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు ట్రంప్‌తో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. గాజాలో యుద్ధాన్ని ముగించడమే కాకుండా.. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ఏర్పాట్లు జరగాలని కోరుకుంటున్నట్లు నెతన్యాహు ఈ సందర్భంగా తెలిపారు.

# బీహార్‌లో 7.42 కోట్ల ఓటర్లు..

(మొదటి తరువాయి)

సవరణ పేరుతో ఎన్నికల సంఘం భారీగా ఓట్లను తొలగించినట్లు విపక్షాలు విమర్శించి విషయం తెలిసిందే. సుమారు 65 లక్షల మంది ఓటర్లను తొలగించినట్లు సిర్ ప్రక్రియ ప్రారంభంలో ఈసీ పేర్కొన్నది. సిర్ విధానాన్ని విపక్షాలు వ్యతిరేకించాయి. కానీ ఎన్నికల సంఘం మాత్రం ఓటర్లకు చెందిన కొత్త లిస్టును రిలీజ్ చేసింది. బీహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు తేల్చారు. బీహార్‌లో సిర్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఈసీ అధికారులు ప్రకటించారు. తుది జాబితాకు చెందిన సమాచారం డిజిటల్ రూపంలో కూడా రాజకీయ పార్టీల వద్ద అందుబాటులో ఉంటుందని ఈసీ చెప్పింది.రాజ్యాంగంలోని 326 ఆర్టికల్ ప్రకారం బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ తన ప్రకటనలో పేర్కొన్నది. పాట్నా నుంచి కొత్తగా 1.63 లక్షల ఓటర్లు జత కలిసినట్లు తెలుస్తోంది.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

(మొదటి తరువాయి)

అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హమీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

## కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్

(మొదటి తరువాయి)

ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు

# రూ. 50 వేలు దాటితే నగదు సీజ్!

(మొదటి తరువాయి)

జమ చేస్తారు.

**ఎక్కువ మొత్తం:** పెద్ద మొత్తంలో నగదు పట్టుబడితే, ఎన్నికల అధికారులు, ఆదాయ పన్ను (ఐటి), జీఎస్టీ అధికారులకు సమాచారం అందిస్తారు. ఆ తర్వాత ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు.

**అత్యవసరాలకు మినహాయింపు**

అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాల కోసం పెద్ద మొత్తంలో నగదును తీసుకెళ్లేవారు తప్పనిసరిగా అందుకు సంబంధించిన సరైన ఆధారాలు తమ వెంట ఉంచుకోవాలని అధికారులు సూచించారు. తనిఖీల



సమయంలో ఈ ఆధారాలను అధికారులకు చూపించాలి.

**ఆధారాలు చూపకుంటే...**

ఒకవేళ తనిఖీల సమయంలో సరైన పత్రాలు చూపించలేకపోయినా, తరువాత ఆ పత్రాలను అధికారులకు సమర్పిస్తే, జప్తు చేసిన డబ్బులు తిరిగి ఇస్తారు అని అధికారులు వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు రవాణాపై ఉన్న ఈ నిబంధనలను పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే మంగళవారం రోజున అధికారులు బస్సులను తనిఖీ చేయడం ప్రారంభించారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

(మొదటి తరువాయి)

తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు.౼ైనల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ



ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్౼ైనల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది.అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

(మొదటి తరువాయి)

నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..ల్గ౼తుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేదని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు

లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డీ అని నిలదీసారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా అని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు. మార్పు కాదు ఇది ఏమార్పు. నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి. నీళ్ల విషయంలో అబద్దాలు, నియామకాల విషయంలో అబద్దాలు, నోరు తెరిస్తే అన్ని అబద్దాలే. కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయింది. 9 ఏళ్లలో రూ. 20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్. విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి కంచ గచ్చిబౌలిలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు. సన్నవడ్లకు రూ. 1300 కోట్ల బోనస్ రేవంత్ రెడ్డి బాకీ పడ్డాడన్నారు. గ్రీన్ ఛానల్ పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నావు కనీసం తిండి పెట్టే పరిస్థితి లేదన్నారు. గుంత పడితే ఫోన్ చేయండి అని ఆర్అండ్ బి మంత్రి కోమటిరెడ్డి అంటారు. కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంతపడని రోడ్డు ఎక్కడైనా ఉన్నదా.. ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి. పైసలు లేవు అంటాడు. మల్లన్న సాగర్ నుండి మూసిల నీళ్లు పోస్తా అని 7000 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించాడు. ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు. గోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు.

---

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

(మొదటి తరువాయి)

గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఓకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

(మొదటి తరువాయి)

ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్‌సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 7గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు అశ్వవాహన సేవ అశ్వవాహన సేవతో స్వామి వారికి వాహన సేవలు ముగియనున్నాయి. గురువారం పుష్కరిణిలో చక్రత్తాళ్వారుకు స్నపన తిరుమంజనం, రాత్రికి ధ్వజావహరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్ళు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు.

## సంపాదకీయం

# ఆదివాసీల అస్తిత్వ సమస్య !



రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్ధ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సిటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్దిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే.

# హెచ్1బి వీసాలు లాటరీ వంటివి

**ఫిబ్రవరి నాటికి గణనీయ మార్పులు**
**అమెరికా వాణిజ్య మంత్రి లుత్నిక్**

**న్యూయార్క్ -ప్రజా స్వేచ్ఛ**

అమెరికాలో పనిచేయడానికి వృత్తి నిపుణులకు జారీ చేసే హెచ్1బి వీసాలు 'లాటరీ' వంటివని అమెరికా వాణిజ్య మంత్రి హెూవర్డ్ లుత్నిక్ వ్యాఖ్యానించారు. దాని ద్వారా నిపుణులైన ఉద్యోగులను దేశానికి ఎందుకు రప్పించుకోవాలని ఆయన ప్రశ్నించారు. దానిలో అర్థమేలేదని అన్నారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరికి ముందు హెచ్1బి వీసా ప్రక్రియలో గణనీయమైన మార్పులు జరుగుతాయని చెప్పారు. చౌకగా లభించే టెక్ కన్సల్టెంట్లు అమెరికాకు వచ్చి వారి కుటుంబాలను కూడా తీసుకురావాలని




అనుకోవడం తప్పని న్యూస్ నేషన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. 'వీసా ప్రక్రియలో అనేక రకాల మార్పులు జరగబోతున్నాయి. వారు మార్పుల గురించి మాట్లాడుతుంటారు. లాటరీ ఎలా పొందాలి అని. అయితే అది ఇప్పటికీ లాటరీగానే ఉండిపోవాలా? అదంతా ఫిబ్రవరి నాటికి పరిష్కారం అవుతుంది' అని అన్నారు. అమెరికాకు వచ్చే నిపుణుల కోసం లాటరీ తీయడం వింత అని టెక్ కంపెనీల అధిపతులు తనతో అన్నారని లుత్నిక్ చెప్పారు. నిపుణులను లాటరీ ద్వారా ఎందుకు దేశంలోకి తెచ్చుకోవాలని ఆయన ప్రశ్నించారు. వీసాలు 7-10 రెట్లు అధికంగా సబ్‌స్రైబ్ అయ్యాయని, అందులో 74 శాతం టెక్ కన్సల్టెంట్లేనని అన్నారు. హెచ్1బీ వీసాలు టెక్ కన్సల్టెంట్ల కోసమా అని ప్రశ్నించారు. విద్యావేత్తలు, వైద్యులకు కేవలం నాలుగు శాతం వీసాలు మాత్రమే ఉన్నాయని గుర్తు చేశారు. అత్యంత నిపుణత కలిగిన వారికే నైపుణ్య ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పారు. చౌకగా వచ్చే టెక్ కన్సల్టెంట్లు ఎందుకని లుత్నిక్ అన్నారు.

# లడఖ్‌లో సోలార్ చిచ్చు

**మణిపూర్ తరహాలోనే ఘర్షణలకు ఆజ్యం**
**అదానీకి 48 వేల ఎకరాల భూ కేటాయింపులు**
**శతాబ్దాలుగా 'ఉన్ని'తోనే స్థానికులకు ఉపాధి**
**గొర్రెలు మేపే ప్రాంతాలన్నీ అదానీకి అప్పగింత**
**వాంగ్‌చుక్ అరెస్టు దానిలో భాగమే!**
**ప్రజల్ని భయపెట్టి, భూముల నుంచి వెళ్లగొట్టడమే మోడీ సర్కార్ లక్ష్యం**

**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

ఆర్టికల్ 370 రద్దు చేసి, జమ్మూకాశ్మీర్‌ను మూడు ముక్కలు చేసిన మోడీ సర్కార్ ఆ ప్రాంతానికి విముక్తి కల్పించామని ప్రకటించుకుంది. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని బూచిగా చూపి దేశభక్తి పేరుతో సోషల్ మీడియాలో విపరీత ప్రచారం చేసుకున్నారు. ఇక జమ్మూకాశ్మీర్ దశ మారిపోయిందంటూ పార్లమెంటులో కేంద్ర మంత్రివర్గం స్వోత్కర్ష చేసుకుంది. ప్రశ్నించిన వాళ్లపై దేశద్రోహులనే ముద్ర వేసి నోరెత్తకుండా కట్టడి చేసేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. ఇక్కడికి సీన్ కట్ చేస్తే జమ్మూకాశ్మీర్ మూడు ముక్కల్లోని ఒక భాగమైన లడఖ్ ప్రాంతంలో మోడీ సర్కార్ అదానీకి చెందిన సోలార్ కంపెనీకి 48వేల ఎకరాల భూమిని కేటాయించింది. 2026 నాటికి ఈ ప్రాజెక్ట్‌ను పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. లడఖ్ ప్రాంత ప్రజలు శతాబ్దాలుగా 'ఉన్ని'పై ఆధారపడి జీవిస్తున్నారు. గొర్రెల పెంపకం వారి జీవితంలో ఓ భాగం. ఇప్పుడు ఆ గొర్రెల్ని



మేపుకొనే పచ్చిక బయళ్ల ప్రాంతాలన్నింటినీ అదానీకి ఇచ్చేశారు. దీనితో స్థానిక ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెల్లుబికింది. మణిపూర్‌లో కూడా అక్కడి కొండ ప్రాంతాల్లోని భూగర్భ ఖనిజాలను అదానీ కంపెనీకి కేటాయించిన విషయం తెలిసిందే. ఆ ప్రాంతాల నుంచి మణిపూర్ ట్రైబల్స్‌ను వెళ్లగొట్టేందుకు రెండేండ్లుగా ఆ రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మార్చారు. వందలాది ప్రాణాలు తీసారు. అయినా అక్కడి ప్రజలు ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు లడఖ్ పరిస్థితి కూడా అలాగే మారింది. అదానీకి కేటాయించిన భూముల నుంచి స్థానిక ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి వెళ్లగొట్టడమే లక్ష్యంగా మోడీ సర్కార్ వ్యూహరచన చేసినట్టు తెలుస్తోంది. దానిలో భాగంగానే పర్యావరణ ఉద్యమనేత వాంగ్‌చుక్‌ను అరెస్ట్ చేశారు. ఎలాంటి విచారణ లేకుండా కనీసం ఏడాదిపాటు అతన్ని జైలులో నిర్భంధించే సెక్షన్లన్నీ పెట్టారు. మరోవైపు పాకిస్తాన్ అనుకూలవాది అనే ముద్ర వేసేందుకూ ప్రయత్నిస్తున్నారు. అదానీకి భూ కేటాయింపుల విషయాన్ని మాత్రం ఎక్కడా ప్రస్తావించట్లేదు.

**లేహ్ :** ప్రకృతి సోయగాలకు నిలయమైన లడఖ్‌పై కార్పొరేట్ల కన్నుపడింది. కోట్లు గుమ్మరించే ప్రాజెక్టులు తమవాళ్లకు కట్టబెట్టడమే కాకుండా, వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించి మరీ మోడీ సర్కార్ మెహర్బానీ చాటుకుంది. ఇటీవల లడఖ్ ముఖ్య పట్టణం లేహ్ లో హింసకు కారణమంటూ.. పర్యావరణవేత్తల్ని, అక్కడి జనాన్ని జైలుకు పంపిన విషయం తెలిసిందే. అసలు దీనివెనుక కథ ఏంటంటే హిమాలయాల్లో లడఖ్ ప్రాంతం 60వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. 1.34 లక్షల జనాభా ఉంది. ఇక్కడి ప్రజల జీవనాధారం ఉన్ని. గొర్రెల్ని పెంచి వాటి నుంచి తీసిన ఉన్నితో షాల్స్, స్వెట్టర్లు, కంబళ్లు వంటివి తయారు చేస్తారు. ఆ క్రయ విక్రయాలతో వచ్చిన డబ్బులతో కుటుంబాలు జీవిస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్ విభజన తర్వాత కేంద్రంలోని మోడీ సర్కార్..లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చి, అక్కడ తాము చెప్పిందే చేసే వారిని లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమించింది.

# జెడ్పీటీసీ అభ్యర్థుల ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**-ఐదో తేదీ నాటికి ప్రతి జెడ్పీటీసీ స్థానానికి ముగ్గురు అభ్యర్థుల పేర్లు పంపండి**
**-అర్హులకు అన్యాయం జరగొద్దు**
**- మంత్రులతో జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**



**-హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**

స్థానిక సంస్థల అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు ప్రారంభించింది. ఒక్కో మండలం నుంచి ముగ్గురు పేర్లతో కూడిన ప్రతిపాదిత అభ్యర్థుల జాబితాను ఐదో తేదీ నాటికి రాష్ట్ర కేంద్రానికి పంపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం మంత్రులతో జూమ్ మీటింగ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ నిర్వహించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులు, డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర ముఖ్యనాయకులతో సంప్రదించి ప్రతి జెడ్పీటీసీ స్థానం నుంచి ముగ్గురు అర్హులైన అభ్యర్థుల పేర్లను ప్రతిపాదించాలని సీఎం సూచించారు. అన్ని రకాలుగా అర్హులైన అభ్యర్థులను పీసీసీ ఎంపిక చేస్తుందనీ, ఎట్టి పరిస్థితుల్లోనూ చిన్నపొరపాటు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గెలుపే లక్ష్యంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పనిచేయాలని సూచించారు.

**మంత్రి పొన్నం ఇంట్లో కాంగ్రెస్ బీసీ నేతల భేటీ**

హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలోని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంట్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ ముఖ్య నేతలు భేటీ అయ్యారు. అందులో పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, సీనియర్ నాయకులు వీహెచ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్‌లు ఆదిశ్రీనివాస్, బీర్ల ఐలయ్య, అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానంగా చర్చించారు. న్యాయపరమైన అంశాల్లో రిజర్వేషన్లపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై సమాలోచనలు జరిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులు మూడు నెలలకు మించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసుకోవచ్చునని తమిళనాడు విషయంలో కోర్టు తీర్పు చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# తిలక్ వర్మను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

నైపుణ్యం మరియు దేశభక్తికి నిదర్శనం: ఆసియా కప్ విజయోత్సవం: తెలంగాణ గడ్డపై యువ కెరటం





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ ....
పాకిస్తాన్‌పై జరిగిన ఆసియా కప్ -2025 ఫైనల్లో భారత క్రికెట్ జట్టు సాధించిన అద్భుతమైన విజయం దేశవ్యాప్తంగా ఉత్సాహాన్ని నింపింది. ఈ చారిత్రక విజయంలో, భారత జట్టును శిఖరాన నిలపడంలో తన అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన యువ క్రికెటర్ తిలక్ వర్మ దేశం నలుమూలల నుంచి ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ గడ్డకు చెందిన ఈ ప్రతిభావంతుడైన ఆటగాడిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం తన నివాసంలో ప్రత్యేకంగా అభినందించారు.

తిలక్ వర్మ చేసిన కృషి కేవలం ఆటలోనే కాక, యువతకు స్ఫూర్తినిచ్చే ఒక విజయ గాథగా నిలిచింది. అతని పట్టుదల, మెరుపు వేగంతో సాధించిన పురోగతి రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. ఈ నేపథ్యంలోనే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ యువ హీరోను సత్కరించి, గౌరవించారు.

### ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వక భేటీ

ఆసియా కప్ విజయం తర్వాత హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన క్రికెటర్ తిలక్ వర్మ, మంగళవారం రోజున జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి మర్యాద పూర్వకంగా చేరుకున్నారు. ఈ సమావేశం కేవలం అభినందనలకే పరిమితం కాకుండా, క్రీడారంగంలో భవిష్యత్తుపై మరియు యువతకు స్ఫూర్తినిచ్చే అంశాలపై చర్చించుకోవడానికి వేదికైంది. ముఖ్యమంత్రి, తిలక్ వర్మ క్రీడా నైపుణ్యాన్ని ఎంతగానో కొనియాడారు. ఈ సందర్భంగా, తిలక్ వర్మతో పాటు ఆయనకు మెరుగులు దిద్ది, జాతీయ స్థాయికి చేరేలా కృషి చేసిన కోచ్ సలాం బయాష్ను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఒక ఆటగాడి విజయం వెనుక కోచ్ పాత్ర కీలకం అని గుర్తిస్తూ, ఆయన చేసిన కృషికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం కోచ్ బయాష్‌ను ఎంతో సంతోషానికి గురి చేసింది.

### హీరో ఇచ్చిన అపురూపమైన బహుమతి

సమావేశం ముగింపులో, ఆసియా కప్ హీరో తిలక్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక అత్యంత విలువైన మరియు గుర్తుండిపోయే బహుమతిని (గిఫ్ట్) అందజేశారు. తన క్రీడా జీవితంలో ముఖ్యమైన విజయాలు సాధించడానికి ఉపయోగించిన క్రికెట్ బ్యాట్‌ను ముఖ్యమంత్రికి బహూకరించారు. ఈ బహుమతి కేవలం ఒక వస్తువు మాత్రమే కాదు, తిలక్ వర్మ క్రీడా స్ఫూర్తికి, కఠోర శ్రమకు మరియు దేశం తరపున సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచింది. యువ క్రికెటర్ చేసిన ఈ gesture ముఖ్యమంత్రిని ఎంతగానో ఆకట్టుకుంది. తిలక్ వర్మ అందించిన ఈ బ్యాట్, తెలంగాణ రాష్ట్రానికి మరియు దేశానికి గర్వకారణంగా నిలిచిన ఒక అద్భుతమైన క్రీడా జ్ఞాపకార్థంగా భావించవచ్చు.

### ఉన్నతాధికారుల భాగస్వామ్యం

ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు మరియు ఉన్నతాధికారులు హాజరయ్యారు. మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనరెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొని, తిలక్ వర్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి భాగస్వామ్యం, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు మరియు క్రీడారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను మరోసారి స్పష్టం చేసింది. తిలక్ వర్మ వంటి యువ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం క్రీడారంగంలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తిలక్ వర్మ సాధించిన ఈ విజయం, తెలంగాణ యువతలో క్రీడా స్ఫూర్తిని మరింత పెంచుతుందని, భవిష్యత్తులో మరెంతో మంది యువ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి ఈ సన్మానం ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# పోలీస్ కార్యాలయంలో దుర్గాష్టమి వేడుకలు

- కవాతు మైదానంలో వాహన పూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్





మిడ్జిల్, ప్రజా స్వేచ్ఛ
దుర్గాష్టమి పర్వదినం సందర్భంగా మహబూబ్ నగర్‌జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో వాహన పూజ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీడి. జానకి, ఐపీఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగంలోని వాహన చోదకులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ..వాహనాలు మన విధి నిర్వాహణలో ఒక భాగం మాత్రమే కాకుండా ప్రజల భద్రత కోసం మనతో పాటు నడిచే నమ్మకమైన సహచరులు. ప్రతీ రోజూ ఎలాంటి పరిస్థితుల్లోనైనా మనకు సహకరించే ఈ వాహనాలకు పండుగ సందర్భంలో పూజ చేయడం ద్వారా కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరచడం జరుగుతుంది. ప్రతి వాహన చోదకుడు వాహనాన్ని కేవలం యంత్రంలా కాకుండా మన సేవా కార్యక్రమంలో భాగస్వామిగా భావించాలి. భద్రతగా నడపడం, శ్రద్ధగా సంరక్షించడం మీ కర్తవ్యమని ఈ ఆచారం మనకు గుర్తుచేస్తుంది. క్రమశిక్షణ, జాగ్రత్త, నిబద్ధతతో వాహనాలు నడిపితే ప్రజల భద్రత కాపాడబడుతుంది. మీరు సురక్షితంగా ఉండటం, వాహనాలు సురక్షితంగా ఉండటం ద్వారానే ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది" అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.ఎన్. రత్నం, ఏర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీర్బ్ డీఎస్పీ రమణా రెడ్డి, ఏర్ డీఎస్పీ శ్రీనివాసులు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, ఆర్ఎస్ఐలు మరియు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- తెలంగాణకే ప్రత్యేక పూల పండగ.... బతుకమ్మ నిండుగా!



మునుగోడు,ప్రజా స్వేచ్ఛ
మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి నివాసంలో సద్దుల బతుకమ్మ వేడుకలు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలోనే తెలంగాణకే ప్రత్యేకమైన పూల పండగ బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.పూల మధ్యలో గౌరమ్మను పేర్చి ఆ అమ్మను పూజిస్తూ తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. పేద ధనిక చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా కలిసిమెలిసి అందరం జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, ప్రకృతినే తల్లిగా ప్రకృతినే దైవంగా భావిస్తూ ఎక్కడా లేని విదంగా తొమ్మిది రోజు లు పూలను పూజించే ప్రత్యేకమైన సాంప్రదాయం తెలంగాణకే సొంతం అన్నారు లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి. ఈ బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారి సతీమణి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మిడ్జిల్, ప్రజా స్వేచ్ఛ
మిడ్జిల్ మండల కేంద్రంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల సన్నాహక సమావేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి పాల్గొని ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త , నాయకులు పోటీ చేసి గెలుపే దిశగా ముందుకు సాగుతూ,నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు వివరించి మన ప్రణాళికలను, వ్యూహాలను రచించుకోవాలని,గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ రకంగా అవినీతి పనులకు పాల్పడిందో జనాలకు వివరించాలని అన్నారు.కావున టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎలక్షన్ లో పోటీ చేసే నైతిక హక్కు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదు. కనుక ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నాయకులను నమ్మే పరిస్థితిలో లేరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ఏ విధంగా వైఫల్యం చెందిందో ప్రజలకు వెల్లడించాలని, ఇంటింటికి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు వాసుదేవ్, శేఖర్, నరేష్, మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆంజనేయులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బేగం, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు చిర్ర శేఖర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు శేఖర్, మండల నాయకులు వెంకటయ్య,బుచ్చయ్య, రామకృష్ణ, దేవేందర్, వస్పుల్ ఆంజనేయులు, గణేష్, అరుణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణ...



మిడ్జిల్, ప్రజా స్వేచ్ఛ
ఆమనగల్ మున్సిపాలిటీలోని సురసముద్రం చెరువు వద్ద భారీ ఎత్తున బతుకమ్మ నిమజ్జన సంబరాలు జరుగుతాయి వేల సంఖ్యలో పాల్గొనే మహిళల కోసం బతుకమ్మ ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి ఏర్పాట్లను పరిశీలించారు, ఈ ఏర్పాట్ల అంశంపై మునిసిపాలిటీ అధికారులతో ఆచారి మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు, కండే భాస్కర్, కండే హరిప్రసాద్ టిఆర్ఎస్ నాయకులు నిరంజన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిజెపి సీనియర్ నాయకులు పుర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

# మహా దుర్గ అవతారంలో అమ్మవారు

- లక్ష దీపపు ఒత్తులతో భక్తులకు దర్శనం....



ఆమనగల్, ప్రజా స్వేచ్ఛ
ఆమనగల్ మండలం కేంద్రంలోనిశ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు అమ్మవారు శ్రీ మహా దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చినది. ఆలయ పూజారి విజ్ఞే శర్మఆధ్వర్యంలో గాజుల హేమలత సత్యరాములు పూజా కార్యక్ర మాలు నిర్వహించారు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన మరియు లక్ష వత్తుల దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం అన్న ప్రసాద చేశారు, ఉత్సవాల సందర్భంగా స్థానిక ఎస్సై వెంకటేష్ యాదవ్ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణయ్య,అవ్వారి శివలింగం, సత్య రాములు, మసన అప్పి, యాదగిరి, కోట రాఘవేందర్, ఎంగలి శ్రీధర్ ఎంగలి యాదగిరి, ఎంగలి ప్రసాద్,అవ్వారి శ్రీశైలం, గుద్దేటి నిరంజన్, ఏలే నిరంజన్, మహేష్ నేత ఏలే శివకుమార్, భావండ్లభాస్కర్ , శంక రయ్య గుర్రం సురేష్ సంద రవి ప్రసాద్ జల్ద చంద్రమౌళి ,పున్న చంద్రమౌళి పున్న శ్రీను కిరాణం చెరుకు భారతమ్మ, ఉమామహేశ్వరి ,సంద ప్రతిభ భావండ్లసునీత పద్మశాలి సంఘం నాయకులు పట్టణ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహయ్య ఆధ్వర్యంలో దేవి మాతకు కుంకుమార్చన





**నిడమనూరు, ప్రజా స్వేచ్ఛ**
నిడమనూర్ మండలం తుమ్మడం గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో శ్రీదేవి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా మంగళవారం శ్రీ కనకదుర్గమ్మ అవతారంలో లక్ష్మీ నరసయ్య పూజారి ఆధ్వర్యంలో మహిళల చేత కుంకుమార్చన పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎడవల్లి వల్లపు రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖశాంతులతో, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని ,విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగ నియామకాలతో విజయం సాధించాలని, శ్రీ కనకదుర్గమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చాలని కోరారు. కనకదుర్గమ్మ తల్లి గ్రామాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా కాపాడాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువతీ యువకులు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవిగా బంగారు మైసమ్మ తల్లి





**మిడ్జిల్,ప్రజా స్వేచ్ఛ**
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో భక్తులు నాగరాజు హరిప్రియ, రంజిత్ అనీషా దంపతులు, లక్ష్మి, సాయిప్రియ, ఐన, దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి, విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక, గుండు చంద్రశేఖర్ నాగమణి దంపతులు, యాదగిరి, మహిళా భక్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాలయం యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ కోడి శ్రీనివాసులుకు ఘన సన్మానం



**చండూరు, ప్రజా స్వేచ్ఛ**
చండూరు మున్సిపాలిటీ పరిధిలోని భవాని శంకర్ నగర్ శివాలయంలో దేవి నవరాత్రులు ఉత్సవానికి సహకరించిన దాతలు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న లను శివాలయం యూత్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాందారి రవి గౌడ్ మాధగోని రమేష్ గౌడ్ ,మోగుదాల వెంకన్న గౌడ్ , బొమ్మగాని ప్రశాంత్ గౌడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ దుర్గామాత అనుగ్రహం దక్కాలి

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి




**పెద్దవురా, ప్రజా స్వేచ్ఛ**
పెద్దవూర మండల కేంద్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కెవిబిఆర్ యువసేన ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దుర్గామాత అనుగ్రహం పొందాలని ఆయన అన్నారు.తదనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, కేవి.బిఆర్ యువసేన నాయకులు, ఉదయ్ కిరణ్,మేకల అనిల్, డైమండ్స్ బ్రదర్స్,రమేష్, రవీందర్ రెడ్డి,జోగు రమేష్, పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళా భక్తులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# సీపీగా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్..





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్:ప్రజా స్వేచ్ఛ ...**
సిటీలో శాంతి భద్రత కాపాడటమే మా మొదటి కర్తవ్యం అని కొత్త సీపీ వీసీ సజ్జనార్? అన్నారు. మంగళవారం ( సెప్టెంబర్? 30) న హైదరాబాద్? సిటీ సీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మీడియాతో సజ్జనార్ మాట్లాడారు. సిటీలో శాంతి భద్రతలు కాపాడటమే మా మొదటి కర్తవ్యం అన్నారు సీపీ సజ్జనార్. డ్రగ్స్? కంట్రోల్ చేసేందుకు మరిన్ని కఠిన చర్యలు చేపడతామన్నారు. డ్రగ్స్? మత్తు వదిలిస్తామన్నారు.సైబర్ కేటుగాళ్ల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు సీపీ సజ్జనార్. డబ్బులు ఊరికే ఎవ్వరూ ఇవ్వరు.. ప్రజలు సైబర్? మోసాగాళ్లు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. సైబర్? క్రైం కట్టడికి మరిన్న చర్యలు చేపట్టనున్నట్లు సీపీ చెప్పారు. ఆన్? లైన్? బెట్టింగ్, ఫేక్? యాప్? పై నిఘా పెంచుతామన్నారు సీపీ. సిటీలో మహిళ భద్రతకు ఎక్కువ ప్రియార్టీ ఇస్తామన్నారు. డ్యూటీలో పోలీసులు మరింత అలెర్ట్? గా ఉండాలని కమిషనర్? వీసీ సజ్జనార్? ఆదేశించారు. హైదరాబాద్‌లో నేరాల కట్టడికి అనేక చర్యలు చేపడతాం. ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల యువత బాగా చెడిపోతోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌నకు ప్రమోషన్ చేయవద్దని వీఐపీలను కోరుతున్నా. డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మవద్దు. అరుదైన వ్యాధులకు ఔషధాలు అంటూ చేసే మోసాలూ పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ మోసాలు చేసేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది. కల్తీ ఆహారంపై ప్రతేక దృష్టి పెడతాం, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం. మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి కల్తీ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్? వీసీ సజ్జనార్? హెచ్చరించారు.

# ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**
**స్థానిక సంస్థల ఎన్నికల పై పత్రిక సమావేశం**



**:పెద్దపల్లి, ప్రజా స్వేచ్ఛ**
పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థలు (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జడ్పిటిసి) ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక సంస్థలను రెండు విడతలలో మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని , అదే ప్రకారం పెద్దపల్లి జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 మండలాల్లో 263 గ్రామ పంచాయతీలు, 2432 వార్డులు, జిల్లా వ్యాప్తంగా 2432 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 273 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేశారని ంతెలిపారు.ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 198728, మహిళలు 205439, ఇతరులు 14 మంది కలిపి మొత్తం 404181 మందికి ఓటు ఇవ్వడానికి అవకాశం ఉందని, ప్రతి విడతలో మండల వారీగా గ్రూప్ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు.స్థానిక సంస్థ ఎన్నికలకు సరిపడా ఏర్పాట్లు, ఇంచార్జి నియామకాలు, బ్యాలట్ బాక్స్‌లు, పోలింగ్ బూత్‌లు, పార్టీ ప్రతినిధులతో సంప్రదింపులు, షెడ్యూల్ వివరాల అనుసరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో పాటు స్థానిక నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సన్నద్ధంగా ఉందని అన్నారుపోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందిస్తామని తెలిపారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకుంటున్నట్లు అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అనంతరం పాత్రికేయులకు ఉన్న వివిధ సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశములో నరేందర్, సీఈఓ జడ్పీ మరియు వీర బుచ్చయ్య, DPO పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యవసర వస్తువుల పంపిణీ

- గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాస్




**చండూరు,ప్రజా స్వేచ్ఛ**
రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి ?.1000 రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు గత సంవత్సరం జనవరి నెల 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 22వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ లభించదని అన్నారు. మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కోడి ప్రీతి, కోడి శృతి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కమిటీ సభ్యుడు రాములు మృతి కి సంతాపం

**నిడమనూరు,ప్రజా స్వేచ్ఛ**
మారుతివారి గూడెం గ్రామానికి చెందిన సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి, మండల కమిటి సభ్యులు మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు కంత్తి లింగారెడ్డి, మండల కమిటీ సభ్యుల బృందం రాములు భౌతిక కాయాన్ని సందర్శించి పార్టీ జెండా బౌ తికాయంపై ఉంచి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ మండల కమిటీలో చురుకైన కార్యకర్తగా నీతి నిజాయితీ, నీ భద్రత కలిగిన కలిగిన కార్యకర్తను కోల్పోయామని, రాములు లేని లోటు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని వారన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.

# బిజినెస్

## వరుసగా ఎనిమిదో రోజు.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం వరుసగా ఎనిమిదో రోజు మార్కెట్లు పతనమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం లాభాల్లో మొదలైనా.. చివరకు నష్టాలు తప్పలేదు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,541.77 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. మధ్యాహ్నం వరకు మళ్లీ కోలుకున్నా కొద్దిసేపటికే మళ్లీ తగ్గాయి. ఇంట్రాడేలో 80,677.82 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,201.15 పాయింట్లకు చేరింది.చివరకు 97.32 పాయింట్లు తగ్గి.. 80,267.62 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 23.80 పాయింట్లు తగ్గి 24,611.10 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో 1,970 షేర్లు లాభపడగా.. 1,939 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, హిందాల్కో, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రికల్, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. ఇక ఇంటర్‌గ్లోబ్ ఏవీఐ, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్‌సర్వ్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, బజాజ్ ఆటో, లార్సెన్ నష్టపోయాయి.

## గోల్డ్ @1.20 లక్షలు.. రికార్డు స్థాయిలో పెరిగిన ధరలు



రూ.1.50 లక్షలు దాటిన కిలో వెండి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: బంగారం ధరలు మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నాయి. ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పుత్తడి ధర మంగళవారం మరో ఆల్‌టైం హైకీ చేరుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటం, అమెరికా ఫెడరల్ రిజర్వు మరోసారి వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో అతి విలువైన లోహాల ధరలు భారీగా పుంజుకుంటున్నాయి. ఇదే క్రమంలో ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర మరో రూ.500 ఎగబాకి రూ.1.20 లక్షలకు చేరుకున్నది.ఈ మైలురాయికి చేరుకోవడం ఇదే తొలిసారని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. సోమవారం గోల్డ్ ధర రూ.1,500 ఎగబాకిన విషయం తెలిసిందే. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర వరుసగా నాలుగోరోజు రూ.500 అందుకొని రూ.1,19,400 పలికింది. మరోవైపు, గోల్డ్ ఫ్యూచర్ మార్కెట్లో డిసెంబర్ నెల డెలివరీకిగాను స్వల్పంగా తగ్గి రూ.1,16,203గా నమోదైంది.

**వెండి కూడా అదే దారి**


బంగారంతోపాటు వెండి కూడా రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్నాయి. రూ.1.50 లక్షలకు చేరుకున్న కిలో వెండి మరో అడుగుముందుకేసి రూ.1,50,500కి చేరుకున్నది. నిన్నటితో పోలిస్తే కిలో ధర రూ.500 అధికమైంది. సోమవారం ఒకేరోజు వెండి రూ.7 వేలు పె రిగిన విషయం తెలిసిందే. ఇతర కరెన్సీలతో పోలిస్తే రూపాయి బక్కచిక్కుతుండటంతో బంగారం ధర పుంజుకోవడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర స్వల్పంగా తగ్గి 3,813.14 డాలర్లకు తగ్గగా, అలాగే వెండి కూడా 1.51 శాతం దిగి 46.22 డాలర్లుగా నమోదైంది.

అంతర్జాతీయ దేశాల్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా మదుపరుల్లో సెంటిమెంట్ నిరాశపరిచింది. ప్రస్తుత సంవత్సరంలో పుత్తడి ధర రూ.41,050 లేదా 52 శాతం ఎగబాకింది. డిసెంబర్ 31, 2024న రూ.78,950 స్థాయిలో ఉన్న పదిగ్రాముల బంగారం ధర ప్రస్తుతం రూ.1.20 లక్షలకు చేరుకున్నది. అలాగే కిలో వెండి రూ.60,800 లేదా 67.78 శాతం ఎగబాకింది. గతేడాది చివరిరోజు రూ.89,700గా ఉన్న కిలో ధర ప్రస్తుతం రూ.1.50 లక్షలకు ఎగబాకింది. వెండిఅంతర్జాతీయ దేశాల్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా మదుపరుల్లో సెంటిమెంట్ నిరాశపరిచింది.

## చిన్న మొత్తాలపై వడ్డీ యథాతథం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30

చిన్న మొత్తాలపై వడ్డీరేటును మరోసారి యథాతథంగా ఉంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అక్టోబర్ 1 నుంచి మూడు నెలల పాటు ప్రస్తుతం ఉన్న వడ్డీరేట్లు కొనసాగనున్నాయని తెలిపింది. దీంతో చిన్న మొత్తాలపై వడ్డీరేట్లను ముట్టుకోకపోవడం ఇది ఏడోసారి కావడం విశేషం.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం(అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు) చిన్న మొత్తాలపై వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు చేయడం లేదని ఆర్థిక మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దీంతో సుకన్య సమృద్ధి పథకం కింద వడ్డీరేటు 8.2 శాతంగాను, అలాగే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్)పై 7.1 శాతం, పోస్టాఫీస్ పొదుపు డిపాజిట్ స్కీంపై 4 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది.



## డీఎస్పీ ఆల్‌రౌండ్ షో.. తొలిపోరులో శ్రీలంకకు షాకిచ్చిన టీమిండియా




సొంతగడ్డపై జరుగుతున్న వన్డే ప్రపంచ కప్‌లో భారత మహిళల జట్టు బోణీ కొట్టింది. దీప్తి శర్మ(53, 3-54) ఆల్‌రౌండ్ షోతో శ్రీలంకను దెబ్బకొట్టగా 59 పరుగుల తేడాతో టీమిండియా జయభేరి మోగించింది. అమన్‌జోత్ కౌర్ (57), దీప్తిలు అర్ధ శతకాలతో భారీ స్కోర్ అందించగా.. బంతితో స్పిన్నర్లు లంకను పడగొట్టారు. స్నేహ్ రానా(2-32), తెలుగమ్మాయి శ్రీ చరణి(2-37)లు తిప్పేయగా లంక 211కే ఆలౌటయ్యింది. దాంతో.. తొలి ప్రపంచ కప్ వేటలో ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ సేన తొలి అడుగు ఘనంగా వేసింది.పదమూడో సీజన్ వన్డే వరల్డ్ కప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న భారత్ కో హస్ట్ శ్రీలంకను చిత్తు చేసింది. వన్డేల్లో తమ ఆధిపత్యాన్ని చెలాయిస్తూ విజయం సాధించింది. డక్ వర్త్ లూయిస్ ప్రకారం జరిగిన 48 ఓవర్ల మ్యాచ్‌లో తొలుత అర్ధ శతకంతో జట్టును ఆదుకున్న దీప్తి శర్మ(53) బంతితో వికెట్ల వేటతో శ్రీలంకను కష్టాల్లోకి నెట్టింది. ఓపెనర్ చమరి ఆటపట్టు(43)ను ఔట్ చేసిన దీప్తి.. ఆతర్వాతి ఓవర్లలో డేంజరసర్ కవిష దిల్హరి(15), అనుష్క సంజీవని(6)లను పెవిలియన్ పంపింది. దీప్తి సంధించిన ఫుల్ డెలివరీని సంజీవని మిడాన్‌లో ఆడబోయి హర్మన్‌ప్రీత్ కౌర్‌కు దొరికిపోయింది. దాంతో.. 140 వద్ద లంక ఆరో వికెట్ కోల్పోయింది. ప్రధాన బ్యాటర్లు అందరూ పెవిలియన్ చేరడంతో మ్యాచ్ టీమిండియా వైపు తిరిగింది. సుగంధిని కుమారి(10), నిలాక్షి డిసిల్వా(35) కాసేపు ప్రతిఘటించారు. పెద్ద షాట్లు ఆడుతున్న డిసిల్వాను 35వ ఓవర్లో స్నేహ్ రానా బౌల్డ్ చేయడంతో లంక ఓటమి ఖరారైంది. కాసేపటికే సంజీవని సైతం రానా ఓవర్లో బౌల్డ్ అయింది. చివరి బ్యాటర్ ఇనొకా రణవీరను ప్రతీకా ఎల్బీగా ఔట్ చేయగా శ్రీలంక 211 పరుగులకే ఆలౌటయ్యింది.

**సెంచరీ స్టాండ్**

వరల్డ్ కప్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన వరల్డ్ కప్ ఆరంభ పోరులో భారత జట్టుకు శుభారంభం దక్కలేదు. టాపార్డర్, మిడిలార్డర్ బ్యాటర్లు తడబడ్డారు. అయినా సరే టీమిండియా ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించిందంటే అందుకు కారణం అమన్‌జోత్ కౌర్ (57), దీప్తి శర్మ(53)లు.శ్రీలంక స్పిన్నర్ ఇనొకా రణవీర (4-46) విజృంభణతో 124కే ఆరు వికెట్లు పడిన దశలో ఈ ఇద్దరూ క్రీజులో పాతుకుపోయారు. ఆలౌట్ అంచున నిలిచిన టీమిండియా ఇన్నింగ్స్‌కు ఇరుసులా నిలిచారిద్దరూ. ఏడో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పి ఆదుకున్నారు. ఆఖరి బంతికి దీప్తి ఔట్ కాగా భారత్ 47 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది.

## రెండు రోజుల్లో టీ20 సిరీస్.. బంగ్లా క్రికెటర్‌కు వీసా కష్టాలు..!




ఆసియా కప్‌లో ఫైనల్ అవకాశాన్ని చేజార్చుకున్న బంగ్లాదేశ్ యూఏఈ వేదికగా అఫ్గనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు సిద్ధమైంది. అయితే.. స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్న సీనియర్ బ్యాటర్ సౌమ్యా సర్కార్ కు సిరీస్‌కు ముందే కష్టాలు మొదలయ్యాయి. పొట్టి సిరీస్‌లో ఓపెనర్‌గా చెలరేగాలని భావిస్తున్న సర్కార్‌కు వీసా ఇంకా ఖరారు కాలేదు. దాంతో, అతడు సిరీస్‌కు దూరమయ్యే అవకాశాలున్నాయి.అక్టోబర్ 2న టీ20 ప్రారంభం కానుంది. దాంతో, ఆలోపు సర్కార్ వీసాకోసం యూఏఈతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంప్రదింపులు జరుపుతోంది. ఇప్పటివరకూ సౌమ్యా సర్కార్‌కు యూఏఈ వీసా మంజూరు కాలేదు. మేము ఎదురుచూస్తున్నాం. వీసా రాగానే అతడు సాధ్యమైనంత తొందరగా యూఏఈకి బయల్దేరుతాడు అని క్రిక్‌బజ్‌తో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధికారి ఒకరు వెల్లడించాడు.ఇటీవలే ఎన్‌సీఎల్ టోర్నీలో వరుసగా రెండు మ్యాచుల్లో 63, 45 రన్స్‌తో రాణించాడు సౌమ్యా సర్కార్. దాంతో.. రెగ్యులర్ కెప్టెన్ లిటన్ దాస్ గాయం నుంచి కోలుకోకపోవడంతో అనుభవజ్ఞుడైన సౌమ్యా సర్కార్‌ను తీసుకున్నారు సెలెక్టర్లు. కానీ, స్క్వాడ్‌లోని అందరికీ వీసా మంజూరైంది. కానీ, అతడికి వీసా కొంచెం ఆలస్యం అయ్యేలా ఉంది. అదే జరిగితే.. అక్టోబర్ 2 షార్జా వేదికగా బంగ్లా, కాబూలీ టీమ్ మధ్య జరుగనున్న తొలి మ్యాచ్‌కు సర్కార్ దూరమవ్వడం ఖాయం. అక్టోబర్ 3న రెండో టీ20, అక్టోబర్ 5వ తేదీన మూడో 20 లో ఇరుజట్లు తలపడనున్నాయి.

**బంగ్లాదేశ్ స్క్వాడ్ :** జకీర్ అలీ(కెప్టెన్), తంజిద్ హసన్, పర్వేజ్ హొసేన్, సైఫ్ హసన్, తౌహిద్ హ్రిదయ్, షమీమ్ హొసేన్, సౌమ్యా సర్కార్, నురుల్ హసన్, రిషద్ హొసేన్, మెహిదీ హసన్, నసుమ్ అహ్మద్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్, ముస్తాఫిజుర్, షోరిఫుల్ ఇస్లాం, మొహమ్మద్ సైఫుద్దీన్.

# స్పోర్ట్స్

## జపాన్ ఓపెన్ ఫైనల్లో విజయం..

ఏడాదిలో ఎనిమిదో టైటిల్ కొల్లగొట్టిన అల్కరాజ్



వరల్డ్ నంబర్ 1 కార్లోస్ అల్కరాజ్ జోరు మీదున్నాడు. ఇటీవలే యూఎస్ ఓపెన్ ట్రోఫీ గెలుపొందిన ఈ స్పెయిన్ స్టార్.. జపాన్ ఓపెన్ లోనూ ట్రోఫీని ఎగరేసుకుపోయాడు. మంగళవారం జరిగిన ఫైనల్లో టేలర్ ఫ్రిట్జ్ ను ఓడించాడు. ఈ సీజన్‌లో 68వ విజయం నమోదు చేయడంతో పాటు ఎనిమిదో టైటిల్ సొంతం చేసుకోవడం గమనార్హం.పురుషుల టెన్నిస్‌లో అల్కారాజ్ దూకుడుకు ప్రత్యర్థులు తోకముడుస్తున్నారు. జనిక్ సిన్నర్‌కు చెక్ పెట్టిన అతడు ఈసారి అమెరికాకు చెందిన టేలర్ ఫ్రిట్జ్ టైటిల్ ఆశలపై నీళ్లు చల్లాడు. మంగళవారం జరిగిన ఫైనల్లో అల్కరాస్ ధాటికి స్విఫ్ట్ నిలువలేకపోయాడు. తొలి సెట్‌ను 6-4తో కైవసం చేసుకున్న అతడు రెండో సెట్‌లోనూ అదే దూకుడు కనబరిచాడు. ఇంకేముంది అమెరికా సంచనలంపై లావెర్ కప్ ఓటమికి ప్రతీకారం తీర్చుకుంటూ 6-4తో గెలుపొందాడు అల్కరాజ్. దాంతో, ఏటీపీ టూర్‌లో అతడు 24వ టైటిల్ సాధించాడు.'టోక్యోలో జపాన్ అభిమానుల సమక్షంలో ఫైనల్ ఆడడం చాలా ఒత్తిడిగా అనిపించింది. నా మోకాలి గాయం వేధించిన ఆ ఐదు నిమిషాలు తప్ప.. కోర్టులో ప్రతి సెకన్‌ను నేను ఎంతో ఎంజాయ్ చేశాను. ఫైనల్లో స్విఫ్ట్‌పై టాప్‌గేర్‌లో ఆడి గెలుపొందడం చాలా సంతోషంగా ఉంది. గాయంతో టోర్నీలో అడుగుపెట్టి.. ఫైనల్ చేరడమే కాకుండా ట్రోఫీని ముద్దాడడం చాలా గొప్పగా అనిపిస్తోంది' అని మ్యాచ్ అనంతరం అల్కరాజ్ తెలిపాడు.

ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA



## థామా సాంగ్..
# మరోసారి రెచ్చిపోయిన రష్మిక..

ఈ మధ్యకాలంలో రష్మిక మందన్నా అందాల ఆరబోతకు హద్దు ఉండడం లేదు. ఒకప్పుడు ఇంతలా ఆమె అందాలను ఆరబోయలేదు. ముఖ్యంగా యానిమల్, పుష్ప2 సినిమాల్లో అమ్మడి అందాల ఆరబోతకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉన్నారు. అందులో ఇంకా చెప్పాలంటే పుష్ప 2 లో వస్తున్నాయి పీలింగ్స్ సాంగ్ లో రష్మిక చేసిన అందాల ఆరబోత అయితే వేరే లెవెల్ అని చెప్పొచ్చు. ఎప్పుడు లేనిది రష్మిక ఈ రేంజ్ గా రెచ్చిపోయిందేంటి అని కూడా అప్పుడు నెటిజన్స్ మాట్లాడుకున్నారు.ఇక ఇప్పుడు మరోసారి రష్మిక రెచ్చిపోయింది. ఈసారి బాలీవుడ్ సినిమా థామా కోసం. బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానా, రష్మిక జంటగా ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం థామా. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేష్ రావల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.డ్రాకులా కథల నేపథ్యంలో ఈ సినిమా హర్రర్ కామెడీగా తెరకెక్కిన థామా అక్టోబర్ 21 న రిలీజ్ కు సిద్ధమౌతోంది. ఇక రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మేకర్స్ తాజాగా ఈ చిత్రం నుంచి ఒక రొమాంటిక్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తుమ్ మేరే నా హుయే అంటూ సాగిన ఈ సాంగ్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. రష్మిక డిజైనర్ డ్రెస్ లో అదిరిపోయింది. ఎద అందాలను ఒకపక్క థైస్ అందాలను మరోపక్క ఎరగా వేస్తూ స్టెప్స్ తో అదరగొట్టేసింది. ఇక ఆయుష్మాన్ తో అమ్మడి పెదవి ముద్దులు హైలైట్ గా నిలిచాయి. ప్రస్తుతం ఈ సాంగ్ నెట్టింట వైరల్ గా మారింది. పీలింగ్స్ సాంగ్ మించి ఉందిగా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ సినిమాతో రష్మిక ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



# ది రాజాసాబ్ పై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

# మహాకాళిలో శుక్రాచార్యగా అక్షయ్ కుమార్



దర్శకుడు ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్ట్‌లు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. దేవతల నీడలో కాంతివంతమైన తిరుగుబాటు జ్వాలగా ఎదిగిన శుక్రాచార్యుడు.. అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు.ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు
## ఈడీ విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు



సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.



# సన్నీ సంస్కారీకి తులసికి కాంతారా పోటీ కాదు
## ఈ రెండి భిన్నమైన చిత్రాలు: జాన్వీ కపూర్

ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుంటాయని అన్నారు. జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో ఇది రూపొందింది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492